సావిత్రిబాయిని స్ఫూర్తిగా తీసుకోవాలి



తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్‌లో..



నాగిరెడ్డిపేట మండలం కన్నారెడ్డి పాఠశాలలో..



సదాశివనగర్ మండలం పద్మాజీవాడిలో..



కామారెడ్డిలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు

- విద్యార్థులకు ఉపాధ్యాయుల సూచన
- జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటాల వద్ద ఘననివాళి

సాక్షి, నెట్‌వర్క్: సంఘ సంస్కర్త, రచయిత్రి, దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆమె విద్య ద్వారా సమాజ గతిని మార్చవచ్చని తెలియజేసేందుకు విద్యావంతురాలై అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మహనీయురాలు అని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత విద్యావంతులై దేశానికి సేవచేయాలని సూచించారు. స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళ అని గుర్తు చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థలో చైర్మన్ పి.రాజేశ్వర్, జెడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



కామారెడ్డిలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు..



సావిత్రిబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్



కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డిలో..



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..



బాన్సువాడ బీసీ వసతి గృహంలో..



కామారెడ్డిలో టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో..



కామారెడ్డి పెరిక కుల సంఘం ఆధ్వర్యంలో..



ఎల్లారెడ్డిలో ఉపాధ్యాయినులకు సన్మానం



అచ్చంపేటలో సావిత్రిబాయి వేషధారణలో విద్యార్థిని..



నిజాంసాగర్‌లో టీచర్లకు సన్మానం



మాచారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



బీబీపేట ఎంపీడీవో కార్యాలయంలో..

క్లుప్తంగా

సబ్సిడీ గడ్డి విత్తనాల పంపిణీ

నస్రుల్లాబాద్(బీర్కూర్): సబ్సిడీపై ప్రభుత్వం సరఫరా చేసిన సబ్సిడీ విత్తనాలను ఎంపీపీ రఘు సోమవారం రైతులకు పంపిణీ చేశారు. బీర్కూర్ పశువైద్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పశు వైద్యులు రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు.

లారీలకు తైబజార్ వద్దు



పిట్లం: లారీలకు తైబజార్ తీసుకోవద్దని పిట్లం లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో వేంకటేశ్వర్లు, తహసీల్దార్ రాంమోహన్‌రావ్, ఏంపీవో బ్రహ్మంలకు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్, గ్రామ పంచాయతీల్లో తైబజార్ తీసుకోకూడదని ప్రభుత్వం జీవో ప్రతిని వారికి అందజేశారు.

భగీరథ జలాలు వృథా



నిజాంసాగర్(జుక్కల్): మండలంలోని కొమలంచ గ్రామ శివారులో మంగళవారం మిషన భగీరథ జలాలు వృథాగా వదిలేశారు. భగీరథ పైపులైన్ లేకేజీలను అరికట్టేందుకు మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా బాన్సువాడ, ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పక్కన భగీరథ జలాలు వృథాగా వదిలేయడం చర్చనీయాంశంగా మారింది.

పన్ను వసూలు వేగవంతం చేయాలి



నాగిరెడ్డిపేట: గ్రామాల్లో ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని అచ్చాయపల్లి పంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన తనిఖీ చేసి రికార్డులను ఆయన పరిశీలించారు. క్రీడాప్రాంగణం పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఆయనవెంట పంచాయితీ కార్యదర్శి రమ్య తదితరులు ఉన్నారు.

శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సమన్వయకర్త నియామకం



కామారెడ్డి అర్బన్: పేద విద్యార్థులకు క్రీడా సామాగ్రి కోసం సహాయం చేసేందుకు ఏర్పాటైన శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ జిల్లా సమన్వయ కర్తగా పట్టణంలోని దేవునిపల్లికి చెందిన నీలం నర్సింలు నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన ట్రస్ట్ సమావేశంలో నీలం నర్సింలుకు సినీ నటుడు సుమన్ చేతుల మీదుగా నియమాక పత్రం అందుకున్నారు.

బోరుమోటార్ ప్రారంభం



భిక్కనూర్: మండల కేంద్రంలోని 9, 10 వార్డుల్లో ఏర్పాటు చేసిన బోరుమోటార్‌ను ఎంపీటీసీ బండి చంద్రకళా రాములు మంగళవారం ప్రారంభించారు. మండల పరిషత్ నిధులతో పనులు చేపట్టినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుక్కి వేణు, ఉప సర్పంచ్ బోడ నరేష్, వార్డు సభ్యులు సిద్దమ్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

కామారెడ్డి టౌన్: స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్‌టీయూటీఎస్) ముద్రించిన క్యాలెండర్, డైరీని డీఈవో ఎస్.రాజు ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాములు, హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సబ్బని రాజేందర్, ఫైనాన్స్ సెక్రటరీ ఖలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూరులో..

భిక్కనూర్: పంచశీల ఏజెన్సీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను సింగిల్‌విండో చైర్మెన్ గంగళ్ళ భూమయ్య ఆవిష్కరించారు. సింగిల్‌విండో వైస్ చైర్మెన్ బుచ్చళ్ళ రాజిరెడ్డి, నాయకులు నర్మల రాంచంద్రం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



దేవుళ్లను కించపరిస్తే సహించం



పెద్దకొడప్‌గల్‌లో ధర్నా చేస్తున్న ఆందోళనకారులు



బాన్సువాడలో..

పెద్దకొడప్‌గల్: అయ్యప్ప స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడిన బైరి నరేష్ అనే వ్యక్తిపై పీడీ యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ హిందు సమాజ సభ్యులు మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. అదేవిధంగా సరస్వతిదేవిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని కోరారు.

బాన్సువాడలో..

బాన్సువాడ టౌన్: సరస్వతిదేవిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ బాన్సువాడలో అయ్యప్ప, సరస్వతి దీక్ష స్వాములు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు. హిందుదేవుళ్లపై అనుచితంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్, ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప, సరస్వతి దీక్ష స్వాములు గురువినయ్, తుకారం, విఠల్‌రెడ్డి, గాజుల రాజులు, మామిళ్ల రాజు, అంబిల్‌పూర్ రాజు, నక్క లక్ష్మణ్, నాగరాజు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

డాక్టర్ల బాధ్యతల స్వీకరణ

సదాశివనగర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కొత్తగా నియమించిన ఇద్దరు డాక్టర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గంభీరావ్‌పేట్ మండల పీహెచ్‌సీ నుంచి బదిలీపై వచ్చిన శిరీష, కొత్తగా నియామకం పొందిన అఫ్షీన్ బాధ్యతలు తీసుకున్నారు.

విధుల్లో చేరిన వైద్యులు

లింగంపేట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వచ్చిన డాక్టర్లు హిమబిందు, సాయిఈశ్వరి బాధ్యతలు స్వీకరించారు.

సేవకు సన్మానం

నిజాంసాగర్(జుక్కల్): చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చే గ్రామీణులకు మెరుగైన సేవలు అందించాలని డాక్టర్ రోహిత్‌ను కోరారు. బాధ్యతలు తీసుకున్న దృష్ట్యా ఆయన్ను ఉద్యోగులు, స్థానికులు సన్మానించారు.



సదాశివనగర్‌లో బాధ్యతలు స్వీకరించిన డాక్టర్లు శిరీష, అఫ్షీన్

నర్సరీలో మొక్కలను పెంచాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీవో మలహరి

కామారెడ్డి రూరల్: నర్సరీల్లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను పెంచాలని ఎంపీవో మలహరి సూచించారు. మంగళవారం మండలంలోని తిమ్మక్‌పల్లి(కె) గ్రామంలో ఉన్న నర్సరీని పరిశీలించారు. అదేవిధంగా పంచాయతీల్లో పన్నుల వసూలు వందశాతం పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ముగ్గుల పోటీలు

రాజంపేట: మండలంలోని తలమడ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సంక్రాంతి పండగను పురస్కరించుకుని విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరచినవారికి బహుమతులను అందజేశారు. రిత్విక అనే విద్యార్థిని మొదటి స్థానం, బీకే శ్రావణి సాతికి ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజిల్‌రెడ్డి, ఆర్ట్ టీచర్ ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సాగుపై రైతులకు అవగాహన

లింగంపేట: పంటల సాగుపై జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వరిలో మొదటి దశలో వచ్చే మోగి పురుగు నివారణకు ఎఫ్‌ఎంసీ ఫెర్టైరా గుళికలు ఎకరాకు 4 కిలోలు చొప్పున చల్లాలని సూచించారు. చిరు పొట్టదశలో ఉన్నప్పుడు కొరాజన్ ఎకరాకు 60 మిల్లీ గ్రాములు, జింకు లోపాలకు జినేత్ర ఎకరాకు 250 ఎంఎల్ చొప్పున పిచికారి చేయాలన్నారు. మార్కెటింగ్, సేల్స్ అధికారి త్రిలోచనరెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ సింహాచలం నాయులు, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ చంద్రశేఖర్, వ్యవసాయాధికారి అనిల్‌కుమార్, ఏఈవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుతడి పంటల పరిశీలన

నిజాంసాగర్(జుక్కల్): మద్నూర్, డోంగ్లి మండలాల్లో సాగు చేసిన ఆరుతడి పంటలను మండల వ్యవసాయశాఖ అధికారి రాజు పరిశీలించారు. సోయా, మినుము పంటలకు ఆశించిన తెగులు నివారణ కోసం జాగ్రత్తల గురించి తెలియజేశారు.

ఆన్‌లైన్ చేయించాలి..

సర్వే నంబర్ల వారీగా సాగు చేసిన పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని ఏఈవో గ్రీష్మ రైతులకు సూచించారు. మంగళవారం మండలంలోని సింగితం గ్రామంలో సాగు చేసిన జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

పట్టుదల ఉంటే విజయం సాధ్యం

కామారెడ్డి రూరల్: పట్టుదల ఉంటే విజయం సాధించవచ్చని ప్రముఖ మెడిటేషన్ స్పీకర్ డాక్టర్ శ్రీహరి పేర్కొన్నారు. మండలంలోని చిన్నమల్లారెడ్డి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం విశ్వతేజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు విజయస్ఫూర్తి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నేర్చుకునే విషయాలను ఎలా గుర్తించుకోవాలో సులభమైన పద్ధతిలో తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, ఉమాదేవి, ప్రభాకర్, రాజ్యలక్ష్మి, సుశీల, రామకృష్ణ, బాబు, శివ, గోపాల్, శ్రీనివాస్, వరలక్ష్మి, సుదర్శన్, సత్యనారాయణ, సీఆర్‌పీ చిరంజీవి పాల్గొన్నారు.



విద్యార్థులకు విజయస్ఫూర్తి గురించి సూచనలు చేస్తున్న డాక్టర్ శ్రీహరి

నాణ్యమైన భోజనం అందించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ నీరజ

బాన్సువాడ టౌన్: ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో నాణ్యత పాటించాలని ఎంపీపీ నీరజ సూచించారు. పట్టణంలోని 8, 9 వార్డుల్లో పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె స్వయంగా వంట చేశారు. మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, వెంకటేష్, నర్సగొండ తదితరులు ఉన్నారు.

మెనూ ప్రకారం వంటలు చేయాలి



భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ శారద

దోమకొండ: మండలంలోని సీతారాంపల్లిలో ఉన్న కస్తూర్బాగాంధీ పాఠశాలను ఎంపీపీ కానుగంటి శారదా మంగళవారం తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజన వసతులు కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి, సర్పంచ్ జలిగామ నాంపల్లి, ఎంపీటీసీలు నిమ్మ శంకర్, కదారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

■ **ఘనంగా ఎల్లమ్మ బోనాలు**



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ రేణుకా ఎల్లమ్మ తల్లి మారు పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు బోనాల ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. భక్తులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

■ **గణపతి హోమం**

లింగంపేట: మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిదానంలో భక్తులు మంగళవారం గణపతి హోమం నిర్వహించారు. శబరిమలకు వెళ్లే భక్తులకు ఆటంకాలు జరుకుండా ఉండేందుకు హోమం నిర్వహించినట్లు గురు స్వాములు చంద్రమౌళి, శ్రీకాంత్, రవిగౌడ్ స్వాములు తెలిపారు.



■ **లక్ష్మీనరసింహస్వామిని దర్శించిన సహాయ కమిషనర్**



మాచారెడ్డి: ఉమ్మడి నిజామాబాద్ జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ మంగళవారం చుక్కాపూర్ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణ అధికారి ప్రభు రాంచంద్రం తదితరులు ఆమెను సన్మానించి అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

■ **మహాపడి పూజ..**

పోల్కంపేట చౌరస్తా వద్ద సోమవారం రాత్రి లింగంపేట అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహాపడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహకులు కాశీరాం, సాయిరాం, సింగిల్ విండో చైర్మన్ దేవెందర్‌రెడ్డి, నాయకులు శుభాష్‌రెడ్డి, ముదాం సాయిలు, కృష్ణారెడ్డి, రవిగౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

■ **వేంకటేశ్వరస్వామి పల్లకీ సేవ**



పిట్లం: మండల కేంద్రంలోని వేంకటేశ్వర ఆలయంలో సోమవారం రాత్రి స్వామివారి పల్లకీ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

భిక్కనూర్: భిక్కనూర్‌లో వేంకటేశ్వర స్వామి పల్లకీ సేవను మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి సత్సంగ్ మహిళలు ఆలపించిన భజనలు, కోలాటం అలరించాయి.

సంక్షిప్తం

జాయింట్ సర్వే చేయించాలి

పెద్దకొడప్‌గల్: పోడు భూములను సర్వే పేరుతో అటవీ భూములుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని, అందుకు జాయింట్ సర్వే చేయించాలని మండలంలో బేగంపూర్ రైతులు తహసీల్దార్ దశరత్‌కు వినతి పత్రం అందజేశారు.

ఎల్‌వోసీ అందజేత

మాచారెడ్డి: మండలంలోని పాల్వంచ గ్రామానికి చెందిన చాకలి నాగమణి చికిత్స నిమిత్తం రూ.2.50 లక్షల విలువ చేసే ఎల్‌వోసీని బీఆర్‌ఎస్ నాయకులు కుంచం రాజు, తోట సాయిలు తదితరులు అందజేశారు.

పల్లె ప్రగతి పనులు పరిశీలన

నిజాంసాగర్(జుక్కల్): జుక్కల్ మండలంలోని సావర్‌గావ్ పంచాయతీలో పల్లె ప్రగతి పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ పవర్ కిషన్ ఉన్నారు.

బోధన అభ్యసన సామగ్రి మేళా

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల బోధన అభ్యసన సామాగ్రి మేళా కార్యక్రమం నిర్వహించారు. టీచర్లు తయారు చేసిన వస్తువుల ద్వారా విద్యార్థులకు సులభ పద్ధతిలో బోధించడాన్ని వివరించారు. ఎంపీపీ పాల్త్య విఠల్, ఎంఈవో నాగేశ్వరావు, తహసీల్దార్ బావయ్య, ఎంపీడీవో సుబ్రమణ్యం పాల్గొన్నారు.

దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ

గాంధారి: ప్రత్యేక అవసరాలున్న దివ్యాంగ చిన్నారులకు ప్రతిభ కేంద్రంలో డాక్టర్ అరుణ్ ఫిజియోథెరపీ చికిత్సలు నిర్వహించారు. రోజూ వ్యాయామం చేయించాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు.

ప్రజల గుండెలో స్థానం పొందాలి

బాన్సువాడ రూరల్: ఉద్యోగికి బదిలీ లేదా పదవీ విరమణ పొందడం సహజమని, తాము పని చేసిన చోట ప్రజల గుండెల్లో స్థానం పొందాలని బాన్సువాడ సీఐ మహేందర్‌రెడ్డి కోరారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన హోంగార్డు బషీర్‌ను సన్మానించారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

రామారెడ్డి: కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దికుంట నర్సాగౌడ్ అన్నారు. కార్యకర్తలకు ఆయన బీమా కార్డులను అందజేశారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని ఇల్చిపూర్‌లో ఇటీవల అగ్ని ప్రమాదంలో గుడిసెతో పాటు సరుకులు కాలిపోవడంతో కుటుంబాన్ని ఆదుకునేందుకు అడ్లూర్‌కు చెందిన ప్రతాప్ నెలకు సరిపడా సరుకులు అందజేశారు.

స్వయం ఉపాధిపై మహిళలకు శిక్షణ

కామారెడ్డి అర్బన్: స్వయం ఉపాధిపై మహిళలకు శ్రీగంగాసాయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఫౌండేషన్ ప్రతినిధి తెలిపారు. టైలరింగ్, మగ్గం వర్క్, బ్యూటీషియన్, మెహందీ, కంప్యూటర్ శిక్షణ ఇస్తామన్నారు.

6, 7 తేదీల్లో జెడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

కామారెడ్డి అర్బన్: జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాలు 6, 7 తేదీల్లో నిర్వహించనున్నట్లు జెడ్పీ సీఈవో డి.సాయాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, పనులు, ఆర్థిక ప్రణాళిక, సాంఘిక సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమం, వ్యవసాయం అంశాలపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.